క్లుప్తంగా

వైభవంగా గోపూజ



గోపూజలో పాల్గొన్న ఆలయ ఈవో, భక్తులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన కార్యక్రమాలు అర్చకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. గోమందిరంలో గోవుకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈవో జి.రమణారెడ్డి, కమిటీ సభ్యులు మంచికంటి మధుసూదనరావు, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు.

వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి ఎంపిక



ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను సన్మానిస్తున్న డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ నియమితులయ్యారు. తనకు పదవీ ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, తనపై ఎంతో నమ్మకంతో తనకు పదవీ ఇప్పించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, సహకరించిన పార్టీ జిల్లా ఇన్‌చార్జి, ఎంపీ విజయసాయిరెడ్డి, వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు బత్తుల అశోక్ రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డికి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆయన ఎమ్మెల్యే బుర్రాను సన్మానించారు. పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

హెచ్‌టీయూ డివిజన్ అధ్యక్షునిగా రమేష్ బాబు



మాట్లాడుతున్న సయ్యద్ సుభాని

కనిగిరి రూరల్: హింది టీచర్స్ యూనియన్ డివిజన్ స్థాయి కమిటీ ఎన్నిక ఆదివారం స్థానిక కలాం బీయిడీ కళాశాలలో జరిగింది. హెచ్‌టీయూ కనిగిరి డివిజన్ అధ్యక్షునిగా వి. రమేష్ బాబు, గౌరవాధ్యక్షునిగా ఎస్‌కే ఖాదర్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా పి. దావీదు, ట్రెజరర్‌గా ఎస్‌కే హుస్సేన్, మహిళా అధ్యక్షురాలిగా ఎస్‌డీ సఫోరా బేగంలను ఎన్నుకున్నారు. అలాగే కనిగిరి, పామూరు, వెలిగండ్ల, సీఎస్‌పురం, పీసీపల్లి మండలాల హెచ్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సుభాని మాట్లాడుతూ ప్రతి ప్రాథమికోన్నత పాఠశాలకు హింది టీచర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. హెచ్‌టీయూ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పి. మహబూబ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోప్పోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డాక్టర్ బత్తులకు అభినందనలు



అభినందనలు తెలుపుతున్న నాయకులు

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డికి పలువురు నాయకులు ఆదివారం అభినందనలు తెలిపారు. డాక్టర్ బత్తుల మాట్లాడుతూ.. వరుసగా రెండోసారి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పార్టీ నాయకుడు యన్నాబత్తిన చిన్నా, మండల యువజన విభాగం అధ్యక్షుడు శీలం రాము, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిమట శ్రీను, చామల ఉదయ శంకరరెడ్డి, మాజీ సర్పంచ్ చుక్కా కిరణ్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి, ప్రళయ కావేరి రోశయ్య, చొప్పర వెంకన్న పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించాలి



పండ్లు పంపిణీ చేస్తున్న జడ్జి భరత్ చంద్ర

కనిగిరి రూరల్: వృద్ధులను నిరాదరణకు గురిచేయకుండా ఆదరించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర అన్నారు. ఆదివారం స్థానిక వృద్ధుల ఆశ్రమంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు, పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య, న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ యాసీన్, పారాలీగల్ వలంటీర్ మంద్రు రమేష్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



రోడ్ల పక్కన పిచ్చిమొక్కలను తొలగిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం లభిస్తోందని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా, ఏక్ తారీఖ్ ఏక్ గంటా కార్యక్రమంలో భాగంగా ఆదివారం డిపో ప్రాంతంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. బుర్రా మాట్లాడుతూ పరిశుభ్ర వాతావరణంతోనే మంచి ఆలోచనలు వస్తాయన్నారు. తొలుత పిచ్చి మొక్కలను తొలగించారు. చీపురుతో రోడ్లను చిమ్మి శుభ్రత చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, వైస్ చైర్మన్‌లు పులి శాంతి, ఆర్. మాణిక్యరావు, కౌన్సిలర్లు వై. దేవరాజ్, పులి శ్రీనివాసులరెడ్డి, దేవకి రాజీవ్, పెన్నా ఏడుకొండలు, దాసరి మురళి, జి. అబ్రహం లింకన్, రామన బోయిన శ్రీను, నక్కా రామకృష్ణా, రాజేష్, సిరుప వెంకట గోవర్దన్ రెడ్డి, మూలె యోగిరెడ్డి, కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్న కేశవులు, సచివాలయ శానటరీ సెక్రటరీలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలు ప్రతి ఒక్కరి బాధ్యత

పామూరు: స్వచ్ఛ గ్రామాలు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈవోపీఆర్‌డీ కేఎల్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి, కెనారా బ్యాంకు మేనేజర్ గంటా వెంకటేశ్వర్లు అన్నారు. జూనియర్ కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. రత్నకుమార్, పి.కిరణ్‌కుమార్, ఎ.రాజశేఖర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్లూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీపీ పులి రమేష్, జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డిలు అన్నారు. గుడ్లూరులో మండల పరిషత్ కార్యాలయం నుంచి ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీఓ రాజశేఖర్‌రావు, సర్పంచ్ శంకర్, ప్రజలు, అధికారులు శ్రమదానం చేస్తు వీధులను శుభ్రం చేశారు. వీఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, ఏఈలు రవికుమార్, వెంకటేశ్వర్లు, ఏపీఓ అబ్దుల్లా, పంచాయతీ కార్యదర్శులు మహేష్, అనూష పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): స్వచ్ఛ గ్రామాల సాధన ద్వారా సంపూర్ణ స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ సాధన సాకారమవుతుందని వైఎస్సార్ సీపీ నాయకులు అంబాల చినవెంకటరెడ్డి సర్పంచ్‌లు రాధమ్మ, లక్ష్మీదేవి అన్నారు. ఆర్‌కేపల్లిలో ఆదివారం స్వచ్ఛతా హి సేవ, స్వచ్ఛ గ్రామాలు కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: మండలంలోని బడేవారిపాలెం గ్రామ పంచాయతీలో స్వచ్ఛతాహి సేవ (ఎస్‌హెచ్ఎస్) 2023 శ్రమదాన్ కార్యక్రమం ఆదివారం జెడ్పీటీసీ ఇంటూరి భారతి అధ్యక్షతన నిర్వహించారు. డేవారిపాలెం గ్రామ సర్పంచ్ దార్ల కోటేశ్వరమ్మ, ఎంపీపీ పొనుగోటి మౌనిక పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్వచ్ఛత హైసేవా కార్యక్రమం పై ఆదివారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో అవగాహన కల్పించారు. పంచాయతీ విస్తరణ అధికారి షేక్ షెరీఫ్, పాఠశాల ఎస్‌ఓ ఇందిర, సుహాషిణి పాల్గొన్నారు.

వెలిగండ్ల: ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ టి. సుకుమార్ అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ఆదివారం మండలంలోని మొగళ్లూరు, గుడిపాటిపల్లి, ఇమ్మడి చెరువుతో పాటు ప్రతి గ్రామ పంచాయితీలో నిర్వహించారు. ఎంపీడీఓ టి. సుకుమార్, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కందుకూరు: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం దేశాన్ని చెత్త రహిత దేశంగా పరిశుభ్రంగా ఉంచేందుకు దోహదపడుతుందని పొగాకు బోర్డు ఒకటి, రెండో వేలం కేంద్రాల నిర్వహణాధికారులు చైన్‌రామ్‌మీనా, రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో పచ్చి మొక్కలు తొలగించడంతో పాటు, మొక్కలు నాటారు. అలాగే మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి, వేలం కేంద్రాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో...

మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం శ్రమదానం నిర్వహించారు. దీనిలో భాగంగా టీఆర్‌ఆర్ కాలేజీ ఆవరణలో పరిశుభ్ర కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

టంగుటూరు: ఏక్ తారీక్ ఏక్ గంటా అనే నినాదంతో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే లిమిటెడ్ వారు చిలకలూరిపేట నుంచి నెల్లూరు వరకు హైవే 183 వరకు అనేక స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా టంగుటూరు టోల్ ప్లాజాలో ప్రాజెక్టు ఇంచార్జి శివకుమార్, ప్లాజా మేనేజర్లు ప్రదీప్ సింగ్ హడ్డా, సాంబయ్య, పీఆర్వో నరసింహారావు, ఇతర మేనేజర్లు చక్రవర్తి, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.



మర్రిపూడి సచివాలయం ఆవరణలో పారిశుధ్య పనుల్లో సర్పంచ్ కదిరి భాస్కర్



పొన్నలూరులో చెత్త తొలగిస్తున్న అధికారులు, పారిశుధ్య కార్మికులు

పొగాకు వేలం కేంద్రంలో..

స్థానిక పొగాకు వేలం కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పరిసరాలు శుభ్రం చేసి, వారి సహకారంతో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు, ఎస్జీఓ సిద్దరాజు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కొండపి(సింగరాయకొండ): ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొండపి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్ సూచించారు. కొండపి పొగాకు బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. బోర్డు సభ్యుడు బొడ్డపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారని చెప్పారు. ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ ఆస్పత్రి, గురుకుల పాఠశాల ఆవరణలో పొగాకు బోర్డు ఉద్యోగులు, సిబ్బంది చెత్త తొలగించారు.

గ్రామాల పరిశుభ్రతకు కృషిచేయాలి

పొన్నలూరు: గ్రామాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈఓఆర్డీ నాగేశ్వరరావు సూచించారు. పొన్నలూరులో ఆదివారం పంచాయతీ కార్మికులు, అధికారులు గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈఓఆర్డీ మాట్లాడుతూ.. ప్రజలు ప్రతి రోజూ గంట సమయాన్ని కేటాయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పంచాయతీ కార్యదర్శి ఇండ్లా హరినారాయణ పాల్గొన్నారు.

మర్రిపూడి: మండల కేంద్రమైన మర్రిపూడిలో ఆదివారం సర్పంచ్ కదిరి భాస్కర్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. స్థానిక సచివాలయం ఆవరణలో సర్పంచ్‌తోపాటు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పారిశుధ్య పనులు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిచ్చిమొక్కలు తొలగించారు. కార్యక్రమంలో మల్లికార్జునరావు, ఎపీఏ యోహాను, కిరణ్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



మొగళ్లూరులో శ్రమదానం చేస్తున్న ఉద్యోగులు



టంగుటూరు టోల్ ప్లాజా వద్ద స్వచ్ఛత షిఫ్ట్ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది



కందుకూరు: కేజీబీవీలో మొక్కలు నాటుతున్న పొగాకు బోర్డు అధికారులు



గుడ్లూరులో శుభ్రం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ,అధికారులు



సీఎస్‌పురం- ఆర్‌కేపల్లిలో ర్యాలీ చేస్తున్న అధికారులు,



కొండపి పొగాకు బోర్డు కార్యాలయ ఆవరణలో..



మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థినుల

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం



లింగంగుంటలో లబ్ధిదారులకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా



నూతన పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

హనుమంతునిపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరుస్తోందని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. హనుమంతునిపాడు మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యేకి హారతులు, మేళతాళాలతో ఘనంగా స్వాగతించారు. ముందుగా సచివాలయ సిబ్బందికి సమీక్ష నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్ అందజేశారు. గడచిన నాలుగేళ్లలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికీ వెళ్లి వివరించారు. ప్రతి కుటుంబంలో లబ్ధి పొందిన సంక్షేమ పథకాల గురించి చెప్పారు. సంక్షేమ పథకాలు అందుకోవడంలో ఏమైనా సమస్యలున్నాయా? అని అడిగారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తూ ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు సచివాలయ ఉద్యోగులకు సంప్రదించాలన్నారు. పథకాల కోసం ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు అధికారం కోసం కుయుక్తులు పన్నుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వ సొమ్ము వందల కోట్లు దోచుకున్న అవినీతి కేసులో ఇరుక్కొని జైలులో ఉన్నారన్నారు.

చంద్రబాబుకు చెప్పుకోవడానికి ఒక్క పథకం అయినా ఉందా?

చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా పనిచేశారని.. ప్రజలకు చెప్పుకోవడానికి ఒక్క సంక్షేమ పథకం అయినా ఉందా? అని ప్రశ్నించారు. రైతులకు రుణ మాఫీ చేస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని మోసగించాడన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. తిరిగి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైస్ ఎంపీపీలు కొదమల బెంజి, రుద్రపాటి శోభ, యూత్ అధ్యక్షులు భవనం క్రిష్టారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేశపోగు గురుప్రసాదు, సచివాలయ కన్వీనర్ మద్ది తిరుపతయ్య, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకలు చెక్కా రాము, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ప్రచార సంఘ అధ్యక్షుడు డీ పిచ్చిరెడ్డి, బీసీ సంఘ నాయకుల కె.వెంకట కాశయ్య, సర్పంచ్ మద్ది రత్తాలు, గాలం రామకృష్ణా, మాజీ సర్పంచ్ ఆకుమల్ల నాగబ్రహ్మాచారి, బీసీ నాయకులు బి. నరసింహులు, ఉప సర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, నాయకులు పి.శ్రీను, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్‌సీపీ నాయకులు నాలి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులరెడ్డి, ఏరువ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీలునామాల్లో జాగ్రత్తలు పాటించాలి

● సీనియర్ సివిల్ జడ్జి విజయ్‌బాబు



మాట్లాడుతున్న జడ్జి విజయ్‌బాబు

సింగరాయకొండ: వృద్ధాప్యంలో తల్లిదండ్రులు తమ సంతానానికి వీలునామా రాసే విషయంలో సర్వహక్కులు ఉన్నాయని, అవసరమైతే రాసిన వీలునామా రద్దు చేసుకునే అవకాశం కూడా ఉందని కందుకూరు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎస్.విజయ్‌బాబు పేర్కొన్నారు. వృద్ధుల దినోత్సవం సందర్భంగా మూలగుంటపాడు పంచాయతీలోని అభ్యుదయ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ ట్రస్టు భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి ఎస్.విజయ్‌బాబు పాల్గొన్నారు. వయోవృద్ధులు అడిగిన న్యాయపరమైన సందేహాలకు జడ్జి ఓపికగా సమాధానాలు చెప్పారు. సంక్షేమ ట్రస్టు అధ్యక్షుడు ఈశ్వరయ్య, డాక్టర్ హరిబాబు, సీనియర్ న్యాయవాదులు కొల్లూరు వెంకట నరసింహారావు, బక్కమంతుల వెంకటేశ్వర్లు, చంద్రశేఖరరెడ్డి, పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'నేడు జగనన్న ఆరోగ్య సురక్ష, వై ఏపీ నీడ్స్ జగన్'పై వర్క్‌షాప్

టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష, వై ఏపీ నీడ్స్ జగన్ అనే అంశంపై సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అధ్యక్షతన వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల జేసీఎస్ కన్వీనర్లు, మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరుకావాలని ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

రేపటి నుంచి జగనన్న సురక్ష

ఉలవపాడు: మండల పరిధిలో రేపటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండల పరిధిలో జరుగుతుందని ఎంపీడీఓ చెంచమ్మ తెలిపారు.

జీడీఎస్ సమస్యలు పరిష్కరించండి

పీసీపల్లి: గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏఐజీడీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రెడ్ కేబీ మీరావలి కోరారు. గ్రామీణ తపాల ఉద్యోగులు ఎదుర్కొంటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 4న చేపట్టే ఒక్కరోజు ధర్నా జయప్రదం చేయాలని కోరారు.

పత్రికా ప్రకటన

కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి వారి కార్యాలయ ఆవరణలో కందుకూరు రవాణా శాఖ పరిధిలోని జప్తు చేయబడిన వాహనములను త్వరలో బహిరంగవేలం నిర్వహించబడును. కావున జప్తు చేయబడిన వాహన యజమానులు ముందుగా కందుకూరు రవాణా శాఖ పరిధిలోని జప్తు చేయబడిన ప్రదేశమునకు వెళ్లి తమ వాహనములను తనిఖీ చేసుకోవలసినదిగా కోరడమైనది. కావున వాహన యజమానులు తగిన అపరాధ రుసుమును మరియు పన్ను బకాయిలను చెల్లించి తమ వాహనమును స్వాధీన పరుచుకోగలరని కోరడమైనది.

ఇట్లు :
మోటారు వాహనముల తనిఖీ అధికారి
కందుకూరు, SPSR నెల్లూరు.

హుండీలో నగదు చోరీకి యత్నం

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో పరిచారకుడుగా పనిచేస్తున్న కేవీ సరసయ్య హుండీలో నగదుచోరీకి యత్నించినట్లు ఈఓ జి.రమణారెడ్డి గుర్తించారు. గర్భాలయ సీసీటీవీ పుటేజ్‌లలో ఈమేరకు వీడియోలు గుర్తించారు. హుండీలో నగదు గత నెల 18, 19 తేదీల్లో చోరీచేసేందుకు హుండీలో చేతులు పెట్టనట్లు కనిపించింది. కాగా నరసయ్యను విధుల నుంచి తొలగించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

శ్రీకరి విల్లాస్ మోడల్ హౌస్‌ను ప్రారంభించిన బాలినేని



శ్రీకరి విల్లాస్ మోడల్ హౌస్‌ను ప్రారంభిస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి



శ్రీకరి విల్లాస్ మోడల్ హౌస్

ఒంగోలు: స్థానిక వెంగముక్కలపాలెం రోడ్డులోని శ్రీకరి విల్లాస్ మోడల్ హౌస్‌ను ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి, మనుమడు సిద్దాన్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ 39.50 ఎకరాల్లో మూడు బెడ్‌రూమ్లు, నాలుగు బెడ్‌రూములు, ఐదు బెడ్‌రూముల విల్లాస్ 209 నిర్మాణం జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలోనే ఇలాంటి మోడల్ విల్లా ఎక్కడా లేదని తెలిపారు. శ్రీకరి డెవలపర్స్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న విల్లాల్లో క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, పార్క్, వాకింగ్ ట్రాక్‌తో పాటు కిడ్స్‌ప్లే పార్కు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టులో 209 విల్లాల నిర్మాణం జరుగుతోందని, మొదటి ఫేజ్‌లో 109 విల్లాలు పూర్తిచేయడం జరిగిందని వివరించారు. మొత్తం ప్రాజెక్టును 2024 మార్చికల్లా పూర్తిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

సామంతులను సత్కరించిన వరికూటి



సామంతులను అభినందిస్తున్న అశోక్‌బాబు

సింగరాయకొండ: మండలంలోని బింగినపల్లి పంచాయతీ పెద్దన్నపాలెంలో జరిగిన కొలుపుల్లో వైఎస్సార్‌సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన సామంతుల రవికుమార్‌రెడ్డిని అశోక్‌బాబు అభినందించి సన్మానించారు. సామంతుల ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పింఛన్ సొమ్ము అందజేత



హనుమంతునిపాడు: తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వేశపోగు నాగయ్య అనారోగ్యం తో బాధపడతూ ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామానికి చెందిన వలంటీర్ సీహెచ్ అరుణ ఆదివారం ఒంగోలు ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేశారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

పొన్నలూరు: మండలంలోని ఉప్పలదిన్నె గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై రాజారావు తెలిపారు. నిందితుల నుంచి రూ.10,330 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జూదరులను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

125 మందికి వైద్య పరీక్షలు

టంగుటూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ నాయకులు ఉప్పలపాటి రామరాజు, సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ సహకారంతో ఒంగోలుకు చెందిన బెతూన్ నర్సింగ్ హోమ్ ఆసుపత్రి వైద్యులతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సర్పంచి ఈశ్వరమ్మ ప్రారంభించారు. అనంతరం ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్యులు సందీప్ ప్రకాష్, స్వాతి, నాయకులు మన్నం వెంకయ్య, ఉప్పలపాటి సత్యనారాయణ రాజు, రామిశెట్టి దాసయ్య, పసుమర్తి ఆనందు, పసుమర్తి రాజేష్, దార్ల టైలర్, గోగుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.